

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 310 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 07, అక్టోబర్ 2025 | పేజీలు 6 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








# దేశం చిన్నబోయింది !

## దేశ ఆత్మ గౌరవానికి అవమానం

సుప్రీమ్ సీజేఐ మౌనం వెనుక నిజాయితీ ఉంది

సుప్రీం సీజేఐ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

దళితులపైనే కాదు దళితుల ఆత్మగౌరవం పైన దాడి జరిగింది

చట్టాలు తెలిసిన న్యాయవాదే ఇంతకు బరితెగిస్తే దేనికి సూచన

దేశంలో న్యాయస్థానం దెబ్బతింటుంది

సామాన్య ప్రజలను కులం,మతం పేరున పొట్టణ పెట్టుకుంటున్నారు దాన్ని ఏమనాలి

దేశం ఎవరి సొత్తు కాదు 140 కోట్ల ప్రజలది

ప్రభుత్వాల బలం చూసుకొని విర్రవీగితే చాలా కష్టం

నిజాయితీకి నిలువెత్తు ఆదర్శంగా నిలుస్తున్న సుప్రీం సీజే బిఆర్ గవాయ్

న్యాయమూర్తి స్థానానికి హుందాతనం తెచ్చిపెట్టిన సిజేఐ : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

మత ఉన్మాదుల పిచ్చి చివరకు న్యాయస్థానాల లోపలి వరకు పాకిందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు. న్యాయస్థానాలంటే దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో గౌరవం ఉంటుందని అలాంటిది ఏకంగా సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై హింసతో కూడిన దాడిని ప్రేరేపించడం విభిన్న కుట్రలో భాగంగా గుర్తిస్తున్నామన్నారు.న్యాయస్థానంలో వాదోప వాదనలు జరుగుతుండగా వాదనలకు సంబంధించిన అంశంపై కేసు పూర్వపరాలను విచారిస్తున్న ప్రధాన న్యాయమూర్తిపై నల్లకోర్ట్ వేసుకున్న న్యాయవాది ఏకంగా ముందుకు వచ్చి కాలు బూటు తొలగించి విసరడం దేశమంతా ఒక్కసారిగా చిన్న పోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప మేధావులు ఎవరు తీసుకోలేని నిర్ణయాన్ని సుప్రీమ్ న్యాయమూర్తి గవాయ్ తీసుకుంటున్నందునే దాడి జరిగిందని అలాంటి దాడి జరిగిన సంఘటనను ఏమాత్రం పరిగణలోనికి తీసుకోకుండా హుందాతనాన్ని ప్రదర్శించి వాదనలు వినిపించండి అంటూ న్యాయవాదులకు ఆదేశించడం దేశవ్యాప్తంగా చర్చనీయంశమైన ధని పేర్కొన్నారు. నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే ఆర్టికల్ 25 దేశవ్యాప్తంగా సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ మత స్వేచ్ఛ ప్రకటనను మత స్వేచ్ఛ ప్రచారాలను మాత స్వేచ్ఛ అంగీకారాలను కల్పిస్తూ ఆర్టికల్ 19(1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా సమాజాన్ని ప్రభావితం చేయడంలో ఎలాంటి విమర్శలైన చేయవచ్చునని స్వేచ్ఛ హక్కును కల్పిస్తూ భారత రాజ్యాంగం హక్కులను దేశ ప్రజలకు గుర్తుకు చేయడంతో పాటు బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన హక్కులను బలపరుస్తూ ఈ మధ్యకాలంలో మూడు ప్రధానమైన నిర్ణయాలను వెల్లడించిన సుప్రీం సీజేఐ బిఆర్ గవాయ్ పై దేశవ్యాప్తంగా కుట్రలు జరుగుతున్నాయని నేటితో బయటపడిందన్నారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళిత మేధావుడైన షెడ్యూల్ కులాలకు

- మిగతా 2లో..

## రాష్ట్రంలో ఎలి లిల్లీ ఫార్మా సంస్థ 9000 కోట్ల పెట్టుబడి

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :

ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ తన కార్యకలాపాల విస్తరణలో భాగంగా తెలంగాణలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమైన ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం ఆ మేరకు అంగీకారం తెలియజేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలి లిల్లీ అండ్ కో (ఎలి లిల్లీ అండ్ కో) ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్ , సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్నెలో టూకర్ తో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ మాన్యుఫాక్షరింగ్ రంగంలో కార్యకలాపాలను హైదరాబాద్ కేంద్రంగా విస్తరించనున్నట్టు ప్రకటించింది. అందుకోసం ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9000 కోట్లు) భారీ మొత్తాన్ని వెచ్చించనుంది.ముఖ్యమంత్రి తో చర్చల అనంతరం ఎలీ లిల్లీ (ఎలి లిల్లీ) కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేశారు. సంస్థ కార్యకలాపాలను

- మిగతా 2లో..



## సీజేఐ పైకి బూటు విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాదిని సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్

సుప్రీంకోర్టులో సీజేఐపై బూటు విసిరేందుకు యత్నించిన న్యాయవాది

అడ్వకేట్ రాకేశ్ కిశోర్‌ను తక్షణమే సస్పెండ్ చేసిన భారత బార్ కౌన్సిల్

ఇది వృత్తి గౌరవానికి, కోర్టు మర్యాదకు విరుద్ధమని బీసీఐ స్పష్టీకరణ

దేశంలోని ఏ కోర్టులోనూ ప్రాక్టీస్ చేయకుండా నిషేధం విధిస్తూ ఉత్తర్వులు

15 రోజుల్లో వివరణ ఇవ్వాలని రాకేశ్‌కు షోకాజ్ నోటీసు జారీ

ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఢిల్లీ బార్ కౌన్సిల్‌కు ఆదేశం

2

## ఉర్సుగుట్ట వద్ద భూమి కబ్జా ఆరోపణలు

ఎమ్మెల్యే పేరుతో భూకబ్జాకు పాల్పడిన వ్యక్తులు

స్థానికుల ఆగ్రహం

2





## మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

అస్వస్థతతో ఆసుపత్రిలో చేరి ఇటీవల డిశ్చార్జ్ అయిన ఖర్గే

గుండె వేగం తగ్గకుండా పేస్ మేకర్ ఇంప్లాంట్ సర్జరీ చేసిన వైద్యులు

బెంగళూరుకు వెళ్లి ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# దేశం చిన్నబోయింది

మొదటి పేజీ తరువాయి

చెందిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం మొదటి సారని తెలిపినారు.కొంతమంది న్యాయమూర్తులు దేశస్థాయి కేసులలో డబ్బులకు ఆశపడుతూ అపనిందనలు పాలు అవ్వడాన్ని పలుచోట్ల చూసామన్నారు.మొన్నటికి మొన్న సుప్రీంకోర్టు జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు లభ్యం అవ్వగా అక్రమాస్తుల కేసులో ఇరికించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చి విధుల్లో కొనసాగిస్తూ ఎంత గొప్ప పని చేసిందో దేశ ప్రజలందరూ చూస్తున్నారని తెలిపారు.అలాంటిది మచ్చలేని న్యాయమూర్తిగా దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తూ ప్రధానమైన కేసులలో ఉన్నతమైన నిర్ణయాలను న్యాయస్థానాలకు చట్టాలకు అనుగుణంగా పేద ప్రజల రక్షణార్థమై ప్రధాన ఉత్తర్వులను నిర్ణయిస్తూ విడుదల చేస్తున్న సుప్రీం సీజేఐ బిఆర్ గవాయ్ పై దేశవ్యాప్తంగా మనువాదుల అలజడులు మత ఉన్మాదుల కుట్రలు సనాతన ధర్మం అంటూ హింసను ప్రేరేపించడం అది కాస్త సుప్రీంకోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జరగడం దేశ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు.అసలు కైతే మనువాదం సనాతన ధర్మం హిందూ ధర్మం లాంటి ధర్మాలకు రాజ్యాంగంలో గాని న్యాయస్థానాల్లో గాని ప్రభుత్వాలలో గాని ఎలాంటి చట్టపరమైన న్యాయపరమైన హక్కులు కల్పించబడలేదన్నారు.కేవలం దేశ ప్రజలు గౌరవంగా విశ్వసించే దేవుళ్లపై ఆధారపడి మాత్రమే మత సంస్కృతి కొనసాగుతుందని దానిని బలవంతపు దాడులతో ప్రాణాలు తీస్తూ మతం పేరున మరణాలను సృష్టించగా లేనిది దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి కేసు వాదనను వినిపిస్తున్న సందర్భంలో అగ్రహ వేశానికి లోనైనా న్యాయవాది సనాతన ధర్మం అంటూ రంకులు వేయడం కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏ విధంగా పరిగణిస్తారో చూడాలన్నారు.ఇప్పటికే దేశంలో పలు ప్రధాన ప్రజా ప్రతినిధులు సుప్రీం సీజేఐపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ న్యాయవాదిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బహిరంగంగా ప్రకటనలు చేస్తుండడం సుప్రీం సీజేపై వాళ్ళకున్న అపారమైన గౌరవాన్ని తెలియజేశారని పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఉన్నత స్థాయిలో బలపరచడం సామాన్యుల భవనాలను కూల్చివేయకుండా చట్టాన్ని గుర్తుకు చేస్తూ ప్రభుత్వాలను మందలియడం.ప్రజా క్షేత్రంలో మనోభావాలు దెబ్బతింటున్నాయి అంటూ జర్నలిస్టులపై కేసులు పెడితే తగవంతు దానితోపాటు సోషల్ మీడియా హక్కులను కాలరాయడం ప్రభుత్వాలకు తగదంటూ అత్యున్నతమైన భావాలతో కూడిన నిర్ణయాలను బలపరుస్తున్న ఏకైక అత్యున్నత న్యాయమూర్తి ప్రస్తుత సీజేఐ బిఆర్ గవాయ్ అని తెలియజేయడంలో కొండంత ధైర్యం కొండంత విశ్వాసం ఉన్నంత ఆత్మగౌరవం కొండంత నిజాయితీ దాగి ఉన్నాయని వాటిని ఏమాత్రం జీర్ణించుకోలేని హింసావాదులు బయట సామాన్య ప్రజలను చిత్రహింసలు పెట్టి చంపుతున్నట్లుగా సుప్రీంకోర్టులో అలజడులు సృష్టిస్తే దేశ ప్రజలు మనువాదులకు హింసవాదులకు మత ఉన్మాదులకు చచ్చుకుంటూ భయపడతారని తెలియజేయడం కోసం దాడి జరిగిందని భావించాల్సి ఉంటుందన్నారు.మత ఉన్మాదం దినదినానికి ఎంత పైపెచ్చుకు చేరిపోతుందో ప్రభుత్వాలు వాటిని ఎంత గొప్పగా పెంచి పోషిస్తున్నాయో నేడు సుప్రీంకోర్టులో జరిగిన సంఘటన దేశానికి గుర్తుగా మిగిలిపోతుందన్నారు.దేశంలో న్యాయస్థానాలు దెబ్బతింటున్నాయని న్యాయమూర్తులపై రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువైపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు.సనాతన ధర్మం అంటే నిజాయితీగా తెలియని వాళ్లు కూడా సనాతన ధర్మం పేరు మీద విచ్చలవిడి రాజకీయాలు చేస్తుండడం ఇకనైనా మానండని సూచించారు.దైవభక్తిని ఎవరు ఆపలేరని ప్రజల ఆత్మగౌరవాన్ని బలవంతంగా దెబ్బతీయడం ఏ ధర్మంలో లేదని పేర్కొన్నారు.మతోన్మాదుల చేతుల్లో కిరాతకంగా చంపబడుతున్న ఇతర మతస్తుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉందో ప్రభుత్వాలే చూపించాలన్నారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు ఆయా పార్టీలు మత ఉన్మాదం పేరు మీద సనాతన ధర్మం పేరు మీద మనువాదం పేరు మీద రాజకీయాల్లో పోటీ చేసి గెలిచి వాళ్ల గొప్పతనాన్ని నిరూపించుకోవాలన్నారు.దేశ ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో గమనించకుండా మతాలు మనువాదాలు సనాతన ధర్మాలంటూ సామాన్య ప్రజలను రెచ్చగొడుతూ దాడులు చేయిస్తూ ఉండడం ఒకేత్తైతే దాడులు చేయిస్తున్న ప్రభుత్వాలను ప్రజలు గమనిస్తున్నారు అన్నది మరొక ఎత్తుగా భావించాలన్నారు.మనుషులకు మారణాయుధాలను చేతికిస్తూ చంపిస్తుండడం ఏ దేవుడు చెప్పాడో ఏ ధర్మం చెప్పిందో ఏ గ్రంథాలలో పొందుపరిచారు వాటి అంశాలను బయట పెట్టండి అంటూ సవాల్ విసిరారు.ప్రజలకు మేలు చేయ చేతగానోడే చట్టాలను న్యాయస్థానాలను గౌరవించకుండా ప్రభుత్వాల పలుకుబడేనే బలుపుతో దేశంలో మత కుట్రలను మతం పేరు మీద దాడులను ప్రేరేపిస్తూ సామాన్య ప్రజలను అణిచివేసే కుట్రలకు పాల్పడతారని వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలిపారు.దాడికి పాల్పడిన వ్యక్తి న్యాయస్థానంలో అంతగా ఆవేశ పడాల్సిన పని ఏందంటూ నిలదీశారు.దేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంటే ఇంచుమించు ప్రధానమంత్రితో సమానం అని అంతటి హెూదా అంతటి హక్కు కలిగిన న్యాయమూర్తిని అవమానపరచడం వెర్రితనంల భావించాలన్నారు.ఇలాంటి దాడులు న్యాయస్థానాల్లో చేస్తే ప్రభుత్వాలు చట్టాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు.ఇతర మతస్తుల ప్రాణాలను తీస్తే కేసులు ఉండవా అంటూ ప్రభుత్వాలను నిలదీశారు.దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పండుగలను అంగరంగ వైభవంగా నడిరోడ్లపై ర్యాలీలు నిర్వహిస్తూ కరుడుగట్టిన దేశభక్తులమంటూ కర్రలు భుజాన వేసుకొని ర్యాలీలు నిర్వహించిన దేశభక్తులు నిజాయితీగా వాళ్లకు అంత దేశభక్తి ఉన్నట్లయితే తక్షణమే సరిహద్దుల్లో భారత సైన్యానికి బదులుగా దేశాన్ని కాపాడే బాధ్యతను తీసుకొని దేశ రక్షకులుగా నిలవాలని పిలుపునిచ్చారు.100 సంవత్సరాల సందర్భంగా కనీసం ఒక కోటి మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను సరిహద్దుల్లో సైన్యాలుగా వాలంటరీ వ్యవస్థగా వాడుకుంటూ దేశాన్ని కాపాడాలని అలాంటి భక్తి కనపరిచి దేశంపై దేశభక్తిపై నిజమైన భక్తులు వాళ్లేనన్నిరూపించుకోవాలని తెలిపారు.ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకులు దొంగ దారిగా చెడ్డీలు తొడుక్కొని కర్రలు చేత పట్టుకొని ఆర్ఎస్ఎస్ వాదులమంటూ రాత్రుల పూట తిరుగుతున్నారని అలాంటి వాళ్ళని గుర్తించి ఉద్యోగంలోకి వెళ్లి తొలగించి ప్రమోషన్ల పేరు మీద పదోన్నతులు కేటాయించడంలో భాగంగా భారత సైన్యంలో ఉద్యోగాలు కల్పించి దేశభక్తిని పెంపొందించాలని కోరారు.ప్రస్తుతం భారతదేశం క్షేత్రస్థాయి ప్రమాదంలో ఉందని దానిని రక్షిస్తున్న సుప్రీం ప్రధాన న్యాయమూర్తి ఎంతటి ధైర్య సాహసాలను ప్రదర్శిస్తున్నారో దేశ ప్రజలే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ప్రత్యేకతను చాటే విధంగా చూస్తున్నాయని ఇలాంటి దాడులు బహుజన వాదులకు చేయడం చేతగాక కాదని భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానిర్మాణంలో భాగస్తులు కమ్మని మాత్రమే ప్రేరేపించారు తప్ప సమాజాన్ని నాశనం చేసే సంస్థలో భాగస్తులు కాకండని హెచ్చరించినట్లు గుర్తు చేశారు.దేశవ్యాప్తంగా కోట్ల మంది బహుజన వాదులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిఆర్ గవాయ్ కు అండగా నిలుస్తూ దేశభక్తిని దేశ గౌరవాన్ని చాటుకోవాలన్నారు.ప్రభుత్వాలతో పని లేకుండా రాజకీయాలతో పని లేకుండా మతాలతో పని లేకుండా కోట్ల మంది ప్రజలు ప్రధాన న్యాయమూర్తికి పూర్తిగా సహకరించాలని ఇలాంటి దాడులకు ప్రేరేపిస్తున్న వ్యక్తులను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించి తీరకపోతే బహుజనులు కదంతో కాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రాష్ట్రంలో ఎలి లిల్లీ ఫార్మా సంస్థ 9000 కోట్ల పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంస్థను ప్రశంసించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడించిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరాగాంధీ ఐ.డీ పీ.ఎల్ ను హైదరాబాద్‌కు తీసుకురావడంతో ఫార్మా రంగం విస్తరించిందని గుర్తుచేశారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో దేశంలో 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏ.టీ.సీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.ఎలి లిల్లీ హైదరాబాద్ నుంచి వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, అల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలో గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఎలి లిల్లీ వాణిజ్య విస్తరణతో తెలంగాణలో ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్ గారు, సీ.ఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉర్సుగుట్ట వద్ద భూమి కబ్జా ఆరోపణలు

**ఎమ్మెల్యే పేరుతో భూకబ్జాకు పాల్పడిన వ్యక్తులు**
**స్థానికుల ఆగ్రహం**

వరంగల్ జై భీమ్ న్యూస్

ఉర్సుగుట్ట ప్రాంతంలో భూమి కబ్జా వివాదం తీవ్రరూపం దాల్చింది. ఎమ్మెల్యే అనుచరులపై ల్యాండ్ కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఉదయం నుంచి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. పెద్ద సంఖ్యలో ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాక్షుల సమాచారం ప్రకారం, కొంతమంది వ్యక్తులు వివాదాస్పద స్థలంలో ఫెన్సింగ్ వేసే ప్రయత్నం చేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. స్థానికులు ఆ చర్యను అడ్డుకోవడంతో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఉద్రిక్తతను అదుపు చేశారు. భూమి కబ్జా ఘటనపై ప్రజలు విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై ఎమ్మెల్యే అనుచరులు స్పందించలేదు.

# ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఇక లేరు

## పోలీసు శాఖలో విషాదం

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



తెలంగాణ పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి, మానవత్వం అనే పదాలకు ప్రతిరూపంగా నిలిచిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఇక లేరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన ఆయన సోమవారం ఉదయం హైదరాబాదులోని తన స్వగృహంలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసి సహచర అధికారులు, సిబ్బంది, స్నేహితులు, పరిచయస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విష్ణుమూర్తి పోలీస్ శాఖలో చేరినప్పటి నుంచి ప్రజల సమస్యల పట్ల చూపిన అనురక్తి, నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలిచింది. తన పదవిలో ఉన్నంత కాలం సేవే మతం అన్న ధ్యేయంతో పనిచేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగరాల వరకు ఎక్కడ విధులు నిర్వర్తించినా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారంలో ముందుండేవారు. సాధారణ ప్రజలతో పాటు పేద, నిరుపేద కుటుంబాలకు సైతం సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. అనేక సందర్భాల్లో మానవతా దృక్పథంతో చేసిన సేవలు ఆయనకు విస్తృతమైన గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. శాంతిభద్రతల నిర్వహణలోనూ, సామాజిక కార్యక్రమాల ప్రోత్సాహంలోనూ ఆయన చూపిన ప్రామాణికత సహచరులకు ప్రేరణగా నిలిచింది. ఆయన మరణం తెలంగాణ పోలీస్ కుటుంబానికి తీరని లోటు. అనేక మంది సహచర అధికారులు, సిబ్బంది ఆయనను శ్రద్ధ, నిబద్ధత, మానవత్వం కలగలిపిన అధికారిగా గుర్తు చేసుకుంటున్నారు. పోలీస్ వర్గాలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సబ్బతి విష్ణుమూర్తి వంటి సత్యనిష్ఠదైన ప్రజా సేవకుడిని కోల్పోవడం పోలీస్ శాఖకు అపూర్వ నష్టం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాం అని పలువురు అధికారులు నివాళులర్పించారు.

# సీజేఐ పైకి బూటు విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాదిని సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్

**సుప్రీంకోర్టులో సీజేఐపై బూటు విసిరేందుకు యత్నించిన న్యాయవాది**
**అడ్వకేట్ రాకేశ్ కిశోర్‌ను తక్షణమే సస్పెండ్ చేసిన భారత బార్ కౌన్సిల్**
**ఇది వృత్తి గౌరవానికి, కోర్టు మర్యాదకు విరుద్ధమని బీసీఐ స్పష్టీకరణ**
**దేశంలోని ఏ కోర్టులోనూ ప్రాక్టీస్ చేయకుండా నిషేధం విధిస్తూ ఉత్తర్వులు**
**15 రోజుల్లో వివరణ ఇవ్వాలని రాకేశ్‌కు షోకాజ్ నోటీసు జారీ**
**ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఢిల్లీ బార్ కౌన్సిల్‌కు ఆదేశం**

జైభీమ్ న్యూస్, ఢిల్లీ

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీ.ఆర్. గవాయ్‌పై ఓ న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడం సంచలనం సృష్టించింది. ఈ అనూహ్య ఘటనపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా స్పందించింది. ఆ న్యాయవాదిని తక్షణమే సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుమారు 11:35 గంటల సమయంలో సుప్రీంకోర్టులోని కోర్టు నంబర్ 1లో విచారణ జరుగుతోంది. ఆ సమయంలో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో నమోదైన న్యాయవాది రాకేశ్ కిశోర్, తాను ధరించిన స్పోర్ట్స్ షూ తీసి సీజేఐ బీ.ఆర్. గవాయ్ వైపు విసిరేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకేశ్ కిశోర్ ప్రవర్తన న్యాయవాదుల వృత్తిపరమైన ప్రవర్తనా నియమావళికి, కోర్టు గౌరవానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, న్యాయవాది రాకేశ్ కిశోర్‌ను తక్షణమే ప్రాక్టీస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, సస్పెన్షన్ కాలంలో రాకేశ్ కిశోర్ దేశంలోని ఏ కోర్టులో, ట్రైబ్యునల్‌లో లేదా ఇతర అధికారిక వేదికలపైనా వాదించడం, ప్రాక్టీస్ చేయడంపై నిషేధం విధించారు. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని ఢిల్లీ బార్ కౌన్సిల్‌ను బీసీఐ ఆదేశించింది. రాకేశ్ కిశోర్‌కు న్యాయవాది హెూదాలో జారీ చేసిన గుర్తింపు కార్డులు, ప్రాక్సిమిటీ పాస్‌లు వంటివన్నీ చెల్లవని స్పష్టం చేసింది. ఈ సస్పెన్షన్ ఉత్తర్వుల కాపీలను సుప్రీంకోర్టు, అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల రిజిస్ట్రీలతో పాటు అన్ని బార్ అసోసియేషన్లకు పంపాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, ఈ ఉత్తర్వులు అందిన 48 గంటల్లోగా తాను ఏ కేసులోనూ వాదించడం లేదని ధృవీకరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని రాకేశ్ కిశోర్‌ను బార్ కౌన్సిల్ ఆదేశించింది. సస్పెన్షన్‌ను ఎందుకు కొనసాగించకూడదో, తదుపరి క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు బీసీఐ తెలిపింది. ఇది కేవలం మధ్యంతర ఉత్తర్వు మాత్రమేనని, న్యాయవాదుల చట్టం, 1961 ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.

# మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి

**అస్వస్థతతో ఆసుపత్రిలో చేరి ఇటీవల డిశ్చార్జ్ అయిన ఖర్గే**
**గుండె వేగం తగ్గకుండా పేస్ మేకర్ ఇంప్లాంట్ సర్జరీ చేసిన వైద్యులు**
**బెంగళూరుకు వెళ్లి ఖర్గేను పరామర్శించిన రేవంత్ రెడ్డి**

జైభీమ్ న్యూస్, హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించారు. ఖర్గే అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. బెంగళూరులోని ప్రఖ్యాత ఎం.ఎస్. రామయ్య ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. ఖర్గే శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న కారణంగా, ఆయన గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు వైద్యులు పేస్ మేకర్ ఇంప్లాంట్ ప్రక్రియ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెంగళూరుకు చేరుకున్నారు. పరామర్శ అనంతరం, వారి మధ్య రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సుప్రీంకోర్టులో విచారణకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

# జిల్లా సైన్స్ కేంద్రంలో అక్టోబర్ 9న సైన్స్ డ్రామా పోటీలు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఈ నెల 9న గురువారం ఉదయం 9.30 గంటలకు హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, లష్కర్ బజార్‌లి ప్రాంగణంలో జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం (వి.ఐ.టీ.ఎం.) ఆధ్వర్యంలో రాబోయే నవంబర్ 20, 21 తేదీలలో జాతీయ స్థాయి సైన్స్ డ్రామా పోటీలులి జరగనున్నాయి. ఆ పోటీలలో రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించే బృందాలను ఎంపిక చేయడానికి రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాద్‌లోని ఎస్.సీ.ఈ.ఆర్.టి కార్యాలయంలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలలో విజేతలుగా నిలిచిన బృందాలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయని ఆమె పేర్కొన్నారు. ప్రతి ప్రదర్శన 30 నిమిషాలకు మించకూడదని, ప్రతి బృందంలో 8 మంది పాత్రధారులు, రచయిత, సహాయకుడు కలిపి గరిష్టంగా 10 మంది వరకు మాత్రమే పాల్గొనవచ్చని వివరించారు. డ్రామా ప్రదర్శనకు అవసరమైన దుస్తులు, అలంకరణలు, సెట్టింగ్‌లు విద్యార్థులే స్వయంగా సమకూర్చుకోవాలని సూచించారు. ఈ పోటీలకు సంబంధించిన థీమ్‌లు క్రింది విధంగా ఉన్నాయి.. 1. ఉమెన్ ఇన్ సైన్స్, 2. స్మార్ట్ అగ్రికల్చర్, 3. డిజిటల్ ఇండియా %-% ఎంపవరింగ్ లైఫ్స్, 4. హైజిన్ ఫర్ ఆల్, 5. గ్రీన్ టెక్నాలజీస్, జిల్లా స్థాయి పోటీలో మొదటి బహుమతి పొందిన డ్రామా బృందం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతుందని డి. వాసంతి తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన పాఠశాలలు తమ వివరాలను జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామికి 94901 12848 నంబర్ ద్వారా తెలియజేయాలని ఆమె సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మార్నేని





**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ)**

ఐనవోలు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన బరిగెల కోడి కుమారస్వామి,బెజ్జం అనసూయ,బరిగెల పురుషోత్తంల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్గించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు డీ.సీ.సీ.బీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.వీరి వెంట స్థానిక పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# బోరబండ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి**





**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు బోరబండ డివిజన్లో కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ బాబు,రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి గార్లతో కలిసి పలు బస్తీల్లో బోరబండ నుండి అల్లాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో (వినాయక రావు నగర్, రాజ్ నగర్,ఎస్ ఆర్ టి నగర్, బంజారా నగర్) పలు బస్తీల్లో ఒక కోటి 50 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. డివిజన్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఆరు గ్యారెంటీలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని బూత్ స్థాయి నాయకులకు దిశానిర్దేశం చేశారు. బోరబండ డివిజన్లోని పలుబస్తీ నాయకులతో, కాంగ్రెస్ కార్యకర్తలతో పలు అభివృద్ధి పనుల గురించి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాసుల మహేష్ గౌడ్, శివ కుమార్ గుప్తా, ఆనంద్, ఇదాయత్,ఖలీల్, సుధాకర్ రెడ్డి, భూపతిరెడ్డి, బబ్లు గౌడ్ రజ్వి,యునుస్,కవిత, లక్ష్మీ నాయక్, అలివేలు, శంకర్, భరత్, భాగ్యలక్ష్మి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎం. విజయ్ కుమార్, ఐ.పి.ఎస్.

**జై భీమ్ న్యూస్ (సిద్ధిపేట)**



సిద్ధిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో " ఇంట్రాక్టివ్ సెషన్" నిర్వహించి, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలి. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.



# హైడ్రాను అభినందించిన హైకోర్టు

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

చెరువుల పునరుద్ధరణను యజ్ఞంలా చేస్తోంది. బతుకమ్మకుంటను చూస్తే ముచ్చటేస్తోంది. టీ.డీ.ఆర్.పై ప్రభుత్వం సరైన విదానాన్ని రూపొందించాలి. హైడ్రాను ప్రశంసించిన న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి. హైడ్రా పని తీరును అభినందించిన హైకోర్టు.నగరంలో చెరువుల అభివృద్ధిని ఓ యజ్ఞంలా చేస్తోందని కితాబిచ్చింది. అందుకు నగరంలో అభివృద్ధి చెందిన చెరువులే సాక్ష్యమని పేర్కొంది. మరీ ముఖ్యంగా బతుకమ్మకుంట అభివృద్ధిని చూస్తే ముచ్చటేస్తోంది. ఆక్రమణలకు గురై చెత్తకుప్పలా, పిచ్చిమొక్కలతో అటువైపు చూడాలంటే భయంగా ఉన్న ప్రాంతాన్ని చెరువుగా అభివృద్ధి చేసిన తీరు హర్షణీయం. బతుకమ్మకుంట సర్వాంగ సుందరంగా మారి.. ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తోంది. ఆ పరిసర ప్రాంతాలకు వరద ముప్పు తప్పించడమే కాకుండా.. భూగర్భ జలాలను కూడా పెంచింది.గచ్చిబౌలిలోని మల్కం చెరువును చూసినా ఆహ్లాదంగా కనిపిస్తోంది.నగరంలో ఇలాగే మరో 5 చెరువుల అభివృద్ధి జరుగుతోంది. చెరువుల ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఎవరివైనా ఇంటి స్థలాలు, భూములు ఉంటే టీ.డీ.ఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) కింద వారికి సరైన నష్టపరిహారం ఇవ్వాలి.

**ప్రభుత్వం ఇందుకోసం సరైన విధానాన్ని తీసుకురావాలి..**

మాధాపూర్‌లోని తమ్మిడికుంట చెరువు పరిధిలోని రెండు ఎకరాలకు సంబంధించిన టీ.డీ.ఆర్ కేసు విచారణలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి సోమవారం ఈ వ్యాఖ్యలు చేశారు. టీ.డీ.ఆర్ విషయంలో ప్రభుత్వం సరైన విధానాన్ని పాటిస్తే.. చెరువుల అభివృద్ధికి ఆటంకం ఏర్పడదు.టీ.డీ.ఆర్ కేసును వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ఎస్. శ్రీధర్ కూడా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఎతీ?ృ్యఖ్యలపై ఏకీభావం. బతుకమ్మ కుంట ప్రస్తావన తీసుకువచ్చి హైడ్రా పనితీరుకు ఇది నిదర్శనమంటూ శ్రీధర్ కితాబు.తమ్మిడికుంటలో భూములు కోల్పోయిన వారికి సరైన టీ.డీ.ఆర్ అందించాలంటూ శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.




# మేము ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే





**విశ్వాసంతో మమ్మల్ని గెలిపించి,అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు ఎప్పడు రుణపడి ఉంటాం**
**మిగులు రాష్ట్రాన్ని అప్పులు పాలు చెందింది మీరే కదా**
**మీ రాజకీయ లబ్ధికోసం ప్రజలను ఎన్నికల ముందు తప్పుదోవ పట్టిస్తున్నారు**
**బి.ఆర్.ఎస్ కా డోఖా కార్డ్ విడుదల చేసిన డీ.సీ.సీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు,ఎంపీ**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బి.ఆర్.ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు.సోమవారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పాల్గొన్నారు. పదేళ్ల గత బి.అర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై బి.ఆర్.ఎస్ కా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లలను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ప్రజలిచ్చిన అధికారాన్ని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకున్నారని,రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రజలు మర్చిపోలేదు,దశాబ్దం పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి, ఏవీ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసింది.కాంగ్రెస్ మాట మీద నమ్మకం ఉన్న పార్టీ. మేము ఇచ్చిన హామీలను దశల వారీగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం.టీ.ఆర్.ఎస్ పార్టీకి ఇప్పుడు ఉన్న ఏకైక పని తప్పులను కప్పిపుచ్చుకోవడం, ప్రజల దృష్టి మళ్లించడం మాత్రమే.టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దగా ప్రచారం చేసింది.వేలాది కుటుంబాలు నేడు షీట్ ఇళ్ళో,అద్దె ఇళ్ళో ఉంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఫండ్‌లు విడుదల చేసింది.టీ.ఆర్.ఎస్ "రైతు బంధు, రైతు బీమా" అని గొప్పగా చెప్పుకున్నా, వాస్తవానికి రైతులకు రుణాలు మాఫీ కాలేదు.పంట కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచారు.ఎరువుల కొరత, విత్తనాల కొరత రైతు దైనందిన కష్టాలు టీ.ఆర్.ఎస్ పాలనలో పెరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి బడ్జెట్‌లోనే రైతులకు పంటల బీమా పునరుద్ధరణ,సమయానుసారం ఎరువుల సరఫరా చర్యలు తీసుకుంది. మార్కెట్‌లో కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) హామీగా ఇచ్చి అమలు చేయడం మొదలుపెట్టింది.టీ.ఆర్.ఎస్ 2018 లో ఇచ్చిన హామీ ప్రతి నిరుద్యోగ యువకుడికి 3,016 భృతి.పదేళ్లపాటు అధికారంలో ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పరీక్షల వాయిదాలు, పేపర్ లీక్‌లు, అవినీతి యువత భవిష్యత్తుతో చెలగాటమాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలను వేగవంతం చేసింది. టీ.ఆర్.ఎస్ పాలనలో పాఠశాలలు మూతపడ్డాయి, హాస్టళ్లు మూసివేశారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు కొత్తగా ఎక్కడా ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మళ్లీ జీవం పోస్తోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయడం మొదలుపెట్టింది. ప్రభుత్వ కళాశాలలకు ఫ్యాకల్టీ నియామకాలు జరుగుతున్నాయి. టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం వరంగల్ కు స్మార్ట్ సిటీ హామీ ఇచ్చినా, దాని అమలు వద్ద ఆగిపోయింది.మీరు చేస్తున్న బాకీ ప్రచారంలో మేము ప్రజలకు బాకీ ఉన్నమాట నిజమే అని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బాకీ ఉండటంలో తప్పు లేదని దుయ్యబట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి.ఆర్.ఎస్ బాగోతాలను ప్రజలకు చేరువ అయ్యేలా "బి.ఆర్.ఎస్.కా దోఖా "ను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పే రేవంత్ సర్కార్ రైతులను నిండా ముంచుతుంది






**డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**
**జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రైతులను గోస పెట్టటం మొదలు పెట్టింది. రుణమాఫీ, రైతు భరోసా, వరికి రూ. 500 మద్దతు ధర, యూరియ ఇలా ఏ విషయంలోనైనా రైతును ఆగం చేస్తోంది. ఎప్పుడైతే రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి రైతుల జీవితాలు గందరగోళంగా తయారవుతున్నాయి. రైతు ఆత్మహత్యలు, అప్పుల పాలవుతున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయి. కనీసం వారికి పంట నష్ట పరిహారం కూడా ఇవ్వటం చేతకావటం లేదు. అధికారంలోకి రాకముందు అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోతే ఎకరాకు 25 వేలు ఇస్తామని గొప్పలు పోయారు. ఇప్పుడు మాత్రం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను పట్టించుకోవటం లేదు. సెప్టెంబర్ లో జరిగిన పంటనష్టంపై సర్వే చేసిన వ్యవసాయ శాఖ. రాష్ట్ర వ్యాప్తంగా 2.36 లక్షల ఎకరాల్లో నష్టం జరుగుతుంది. జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదికలు కూడా సమర్పించారు. ఒక్క కామారెడ్డి జిల్లాలోనే దాదాపుగా లక్ష ఎకరాలు నిజామాబాద్ లో 50 వేల ఎకరాలు, మెదక్ లో 31 వేల ఎకరాలు, ఆదిలాబాద్ లో 20 వేల ఎకరాలు ఇలా జిల్లాల వారీగా లెక్కలు తేల్చారు. ఈ ఏడాది ఏప్రిల్ – మే నెలల్లో కూడా దాదాపు 52 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు గుర్తించారు. మొత్తంగా 2.86 లక్షల ఎకరాలకు రూ. 10 వేల చొప్పున రూ. 287 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. మే 28 న దాదాపు 50 వేల ఎకరాలకు 50 కోట్లకు పైగా నష్టపరిహారం అందించబోతున్నట్లుగా నాటకాలు చేశారు. కానీ ఇప్పటి వరకు పైసా కూడా రైతులకు చెల్లించలేదు. ఇది రైతులను తీవ్రంగా వంచించటమే. అసలే పెట్టుబడి సాయం అందకుండా రైతులను అన్ని విధాలుగా ముంచుతున్న రేవంత్ సర్కార్ కనీసం వారికి పంట నష్టం కూడా సరైన సమయానికి అందించటం లేదు. అకాల వర్షాల కారణంగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతుల పరిస్థితి తయారైంది. ఇంకా ఎన్ని రోజులు రైతులను మోసం చేస్తారు.రెండు సీజన్లు రైతు భరోసా ఎగ్గొట్టారు. రుణమాఫీ పేరుతో చాలా మంది రైతులకు రుణం మాఫీ చేయలేదు. కనీసం సకాలంలో వారికి పంటనష్టాన్నైనా అందిస్తే రైతులకు మేలు జరుగుతుంది. వెంటనే రైతులకు పంట నష్టం అందించాలని జాగృతి డిమాండ్ చేస్తుంది.లేదంటే రైతులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తప్పవు అని అన్నారు.

# పి.డి.ఎస్.యూ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

వరంగల్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10,11,12 తేదీలలో జరిగే పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయండి. ఈరోజు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు పి.మహేష్,రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. శ్రీకాంత్, పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డైన ఉస్మానియా యూనివర్సిటీ లో 1970 వ దశకంలో భగత్ సింగ్ చేగువేరా వీరోచిత పోరాటాల స్ఫూర్తితో, నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల ఒరవడిని కొనసాగిస్తూ పురుడు పోసుకున్న ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం శాస్త్రీయ విద్యా సాధన,సమసమాజ స్థాపనే లక్ష్యంగా, సమాజంలో ఉన్న అన్ని అసమానతలకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య కోసం పోరాడుతుంది. ఈ లక్ష్యసాధనలో రాజ్యహింసకు కామ్రేడ్ జార్జిరెడ్డి, జే.సి.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి లాంటి ఎందరో విద్యార్థి యువకిశోరాలు ఈ వ్యవస్థ మార్పుతమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారి వెదజల్లిన విప్లవ విత్తనాలై మొలకెత్తిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం నేడు తిరుగులేని శక్తిగా దేశవ్యాప్తంగా నిలిచింది. విద్యార్థుల గొంతుకై విద్యారంగ సమస్యలపై రాజీలేని ఉద్యమాలను నిర్వహిస్తూ,సమాజంలో ఉన్న రుగ్మతల,వివక్షతలకు వ్యతిరేకంగా విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రగతిశీల పోరాటాలను నిర్వహిస్తున్నాం. 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పి.డి.ఎస్. యూ 23వ మహాసభలను వరంగల్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 10,11,12 తేదీలలో నిర్వహించాలని పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. అంతర్జాతీయంగా జాతీయంగా నేడు సామ్రాజవాదం, పెట్టుబడిదారీ విధానం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు యుద్ధ ఉన్మాదంతో పాలస్తీన దేశంపై వైమానిక దాడులు చేస్తూ ఆ దేశ ప్రజల హనానికి పాల్పడుతుంది. ప్రపంచానికే పెద్దన్న అని విర్రవీగిన అమెరికా ఆర్థిక సంక్షోభంతో టారిఫ్ ల పేరుతో ప్రపంచ దేశాలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. అమెరికా తన ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి వివిధ దేశాల మధ్య యుద్ధాలని రెచ్చగొడుతుంది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మొన్నటివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంపు తో అంట కాగి హౌడి మోడీ అని ఆదేశ ఎన్నికల్లో ప్రచారం చేసి ట్రంపు ను గెలిపించాలని కోరిన బిజెపి పార్టీ నేడు అదే ట్రంప్ దేశంపై సుంకాలను విధించిన మాట్లాడే పరిస్థితి లేదు. దేశంలో నరేంద్ర మోడీ నూతన జాతీయ విద్యా విధానం 2020 తో ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుంది. బిజెపి అనుసరిస్తున్న యుద్ధం ఉన్మాద, కార్పొరేట్ విధానాల వల్ల దేశంలో రోజురోజుకు అన్ని రంగాల్లో అసమానతలు పెరిగిపోతున్నాయి. బిజెపి విధానాలను వ్యతిరేకించిన సంస్థలపై, వ్యక్తులపై ఉద్యమకారులపై, జర్నలిస్టులపై ఫాసిస్టు చర్యలతో అణిచివేస్తుంది. నేడు అంతర్జాతీయ జాతీయ పరిస్థితులు పాలకవర్గాల సంక్షోభాన్ని, వారి విధానాల వైఫల్యాన్ని సూచిస్తుంది. దేశంలో విద్య ,ఉపాధి, వైద్య అవకాశాలు పేదవారికి మరింత దూరం అవుతున్నాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగకు అనేక హామీలు ఇచ్చిందని నేడు వాటిని అమలు చేయడంలో తీవ్రంగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ విద్యా రంగం ధ్వంసం అయిందని దానిని బాగు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవన్నారు. అంతర్జాతీయంగా జాతీయంగా స్థానిక రాజకీయ ఆర్థిక సంస్కృతిక పరిస్థితులు ఉద్యమాల ఆవశ్యకతను తెలియజేస్తున్నాయని ఈ ప్రత్యేకమైన సందర్భంలో డిసెంబర్ 10, 11, 12, వ తేదీల్లో విప్లవాల గడ్డ వరంగల్ లో పి.డి.ఎస్.యూ రాష్ట్ర మహాసభలను జరుపుతున్నామని ఈ మహాసభల్లో విద్యార్థి ఉద్యమాన్ని మరింత పదునేక్కించడం కోసం ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారావు రాజేశ్వర్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మస్తాన్, రాష్ట్ర కోశాధికారి కూతాటి రాణా ప్రతాప్ పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ , నాయకులు ప్రకాష్ రాజ్, సూర్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు







**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**జై భీమ్ న్యూస్ ( వరంగల్ )**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలసి అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశం. వరంగల్: స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్, హనుమకొండ,జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా,స్నేహ శబరీష్,రిజ్వాన్ బాషా షేక్, డిసిపిలు, ఏసీపిలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపిలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు,పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు.ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్వరూప, ఆర్డిఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.

# ములకలపల్లి కల్తీమద్యం కేసు

## ఇబ్రహిం పట్నంలో భారీగా కల్తీ మద్దం పట్టివేత

**చిత్తూరు,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోన్న ములకల చెరువు కల్తీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నంలో భారీగా కల్తీ మద్యం పట్టుబడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, టీడీపీ నేత అద్దేపల్లి జనార్ధన్ రావుకు సంబంధించిన గోడౌన్‌లో పెద్ద మొత్తంలో కల్తీ మద్యం గుర్తించారు ఎక్సైజ్ శాఖ అధికారులు. ములకల చెరువు కల్తీ మద్యం కేసులో నిందితులైన జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ రావు, జనార్ధన్ రావు అనుచరుడు కట్టా రాజు ఇచ్చిన సమాచారంతో 2025, అక్టోబర్ 6న జనార్ధన్ రావు గోడౌన్‌లో భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు ఎక్సైజ్ శాఖ అధికారులు. తనిఖీల్లో భాగంగా జనార్ధన్ రావు గోడౌన్‌లో భారీగా నకిలీ మద్యం గుర్తించారు అధికారులు. అలాగే నకిలీ మద్యం బాటిల్స్‌కు లేబుల్స్, సీలింగ్ చేసే మిషన్లు సీజ్ చేశారు అధికారులు. మొత్తం 35 లీటర్ల కెపాసిటీ కలిగిన 95 క్యాన్లు సీజ్ చేసిన అధికారులు.. హోలోగ్రామ్ స్టిక్కర్లు, వందల కొద్దీ ఖాళీ బాటిల్స్ సీజ్ చేశారు. కేరళ మార్ట్, ఓఎస్డీ బ్రాండ్లకు చెందిన స్టిక్కర్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గోడౌన్‌లో స్పిరిట్, కారిమిల్?ను మిక్స్ చేసి నకిలీ మద్యం తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఇప్పటికే వేటు వేసిన విషయం తెలిసిందే.

## భవిష్యత్ వైద్యులు బాధ్యతతో నడుచుకోవాలి : జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్







**జై భీమ్ న్యూస్ (మహబూబ్ నగర్) :**

మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొత్తగా చేరిన ఎం.బి.బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమం, అలాగే సీనియర్ విద్యార్థుల కోసం యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐ.పీ.ఎస్ గారు హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "వైద్య విద్యార్థులు రేపటి సమాజానికి సేవ చేయబోయే వైద్యులు. మీరు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ వాతావరణం, అలవాట్లపై ఎప్పటికప్పుడు దృష్టి ఉంచాలి. మగ విద్యార్థులు బైక్ పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి. యువతలో మాదకద్రవ్యాల వాడకం ప్రమాదకరం ఒక తప్పు నిర్ణయం జీవితాన్ని చీకటిలోకి నెడుతుంది. ర్యాగింగ్ లేదా డ్రగ్స్ వంటి నేరాలకు దూరంగా ఉండి, మీ లక్ష్యాల వైపు దృఢనిశ్చయంతో సాగండి" అని సూచించారు. ఎస్పీ సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "జూనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయడం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలు మీ విద్యాభవిష్యత్తు మీద చెడు మచ్చ వేస్తాయి. స్నేహపూర్వక వాతావరణంలో జూనియర్లను ప్రోత్సహించాలి కానీ భయపెట్టడం, అవమానించడం,హింసించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధించబడ్డాయి" అని హెచ్చరించారు.అలాగే జూనియర్ విద్యార్థులకు సూచిస్తూ "సీనియర్లతో మాట్లాడేటప్పుడు ఏదైనా డౌట్ ఉంటే కలిసిమెలిసి తెలుసుకోవాలి. ప్రతిదీ ర్యాగింగ్‌గా భావించకుండా స్పోర్టివ్‌గా తీసుకోవాలి. అయితే ఒకవేళ మితిమీరిన ప్రవర్తన ఎదురైనట్లయితే వెంటనే 100 నంబర్‌కి లేదా కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయాలని" సూచించారు. అలాగే ఎస్పీ విద్యార్థుల భద్రత కోసం పోలీస్ శాఖ, షీ టీమ్ మరియు ఏ.హెచ్.టీ.యూ (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, మహబూబ్ నగర్ రూరల్ సీ.ఐ గాంధీ నాయక్, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ రాఘవేందర్, కాలేజీ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, షీ టీమ్, ఏ.హెచ్.టీ.యూ కళాబృంద సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణాల ఆధిపత్యం, ఆర్థిక అణిచివేత కొనసాగుతూనే ఉంది



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కే.వీ.పీ.ఎస్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్.. ఈరోజు(కే.వీ.పీ.ఎస్ ) హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో 31వ డివిజన్ న్యూ శాయంపేట జంక్షన్ లో 28వ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమం కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ దేశంలో లేని కుల వివేక్షత కుల వ్యవస్థ ఒక్క భారతదేశంలోనే ఉంది సుమారుగా 6వేల కులాలు భారతదేశంలోనే ఉన్నాయి ఇప్పటికీ గ్రామం మండలంపట్టణం ప్రాంతాలలో ఏదో ఒక రకమైన వివక్షత అత్యాచారాలు, దాడులు, నిరంతరం 15 గంటలకి ఒక్క సంఘటన జరుగుతూనే ఉన్నాయి. కాబట్టి ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, లక్ష్యసాధన ముందుకు సాగుతున్న సంఘం ఏర్పడి ఇప్పటికి 28 సంవత్సరాలు అవుతుంది. సంఘం ఏర్పడిన రోజులలో సుమారుగా 2,500 మంది సర్వే బృందాలుగా ఏర్పాటు చేసికార్యకర్తలతో సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు డా, బి. ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి ల సందర్భంగా సుమారుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 129 రకాల వివక్షత రూపాలని వెలికి తీసి ఎస్సీ, ఎస్టీ, పున్నయ్య కమిషన్ నివేదికనుప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ వివక్షత రూపాలే దేవాలయ ప్రవేశం మంచినీటి బావిలో, నీళ్ల రచ్చబండ ,హోటల్లో, రెండు గ్లాసుల, పద్ధతి కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణ,లాంటి అనేక రకాల సంఘటనలను ఆందోళన పోరాటాల రూపకంగా దళితులలో చైతన్యం తీసుకొచ్చిన సంఘంగా గుర్తింపు పొందింది. ఈ ఆవిర్భావ సందర్భంగా మండల జిల్లా కేంద్రాలలో ఉన్న నాయకులందరూ సంఘ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రమదాన, రక్తదాన, కార్యక్రమాలతో పాటు సంఘం యొక్క విజయాలని దళితులలోకి గ్రామస్థాయిలో తీసుకుపోవాలని ఆయన కోరారు. మీ యొక్క కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా మండల నాయకులు రేనుకుంట్ల చందర్, ఐత మారుతి, చర్మకారుల సంఘం జిల్లా నాయకులు గుర్రం రాజు,దేవేందర్ మామిడి రాజు, మేకల అరవింద్, మంద శ్రీను, దేవరాజుల సంపత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అన్ని డిపార్ట్మెంట్లలో వర్తింపజేయాలి





**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

మాదిగ ఉద్యోగులు మన జాతిలో విద్యా, పేదరికం, ఆర్థిక పురోగతి లేని అత్యంత పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలి. ఎం.ఈ.ఎఫ్ ను సంస్థాగతంగా నిర్మాణం చేస్తూనే పీడిత వర్గాల విముక్తి కోసం జరిగే పోరాటంలో భాగం కావాలి. ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న మన జాతి ఆశయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విద్యా, ఉద్యోగ రంగాల్లోని అన్ని డిపార్ట్మెంట్లో వర్తింపజేయాలని ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ మ్యాథమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమావేశాన్ని ఎం.ఈ.ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు అసోసియేట్ ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..ఏ వర్గాల అంశాలు పెండింగ్లో ఉన్నాయో, ఏ సమస్యలు పరిష్కారం కాలేదో, ఆ వాయిస్ లేని వర్గాల పక్షాన నిలబడి బలమైన పోరాటాలు నడిపి ఎమ్మార్పీఎస్ విజయాలు సాధించిందని, 30 ఏండ్లుగా అనేక అవాంతరాలు, అడ్డంకులు, కుట్రలు, కుతంత్రాలు ఎన్ని జరిగిన జాతి ఆశయం అయిన ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నాం, ఆ విజయానికి సంబంధించిన ఫలాలు, ఎక్కడెక్కడ, ఏ ఏ విభాగాల్లో రావట్లేధో చెక్ చేసుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందనీ అన్నారు. మనం ఎక్కడ అప్రమత్తంగా ఉంటున్నామో అక్కడ వర్గీకరణ అమలు అవుతుంది, ఎస్సీ వర్గీకరణ ఉండి, ఆదేశాలు ఉండి కూడా అమలు జరగకుండా ఉంటుంది అంటే అక్కడ కుట్రలు జరుగుతున్నాయి కాబట్టే కొన్ని చోట్ల అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగాలు, ప్రమోషన్లు, వివిధ డిపార్ట్మెంట్ల అడ్మిషన్ల విషయంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ విధానం పాటించకుండా చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్ది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రకారమే అన్ని ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లను చేపట్టాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర భారతదేశంలో దామోదర సంజీవయ్య గారు తెచ్చిన ప్రమోషన్లలో రిజర్వేషన్ల జీవోను అమలు చేయకుండా అన్యాయం చేస్తుంటే, ఉద్యోగాల్లో కులం పేర వివక్ష చూపిస్తూ అన్ని అర్హతలు ఉన్న, ప్రమోషన్లలో అవకాశాలు ఇవ్వకుండా అణిచివేతలకు గురిచేస్తుంటే, ఏండ్ల తరబడి జరుగుతున్న ఈ అన్యాయంపై ఎవ్వరూ స్పందించకుంటే నాడు ఉద్యోగుల పక్షాన నిలబడి లక్షలాది మంది ఉద్యోగస్తులను హైదరాబాద్ కు రప్పించి పాలకుల మెడలు వంచి ప్రమోషన్లలో రిజర్వేషన్ల చట్టాన్ని సాధించుకున్నది ఎమ్మార్పీఎస్ ఉద్యమమని గుర్తుచేశారు. ఉద్యోగుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని మాదిగ ఉద్యోగుల విభాగం అన్ని చోట్ల సంస్థాగతంగా బలోపేతం అవుతనే అన్ని డిపార్ట్మెంట్ లలో, అన్ని స్థాయిలో ఎం.ఈ.ఎఫ్ ను బలోపేతం చేసుకుంటనే మనకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించి అప్రమత్తతో ఉంటేనే మనకు న్యాయం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు. ఎస్సీ,ఎస్టీ సంఘాల్లో, జనరల్ సంఘాల్లో మనం నాయకత్వం వహించినంత మాత్రాన అన్ని డిపార్ట్మెంట్ లలో మనకు జరుగుతున్న అన్యాయంపై పోరాడే పరిస్థితి రాదని, ఎందుకంటే వారి ప్రధాన ఎజెండాలు వీటి మీద ఉండదని, జాతి సమస్యలు ప్రధాన ఏజెండాలోకి రావాలంటే అన్ని స్థాయిలో ఎం.ఈ.ఎఫ్ బలోపేతం చేసుకుంటనే ఆది సాధ్యం అవుతుందని అన్నారు. మాదిగ ఉద్యోగస్తులు మన జాతి అభ్యున్నతి కోసం విద్యా, పేదరికం, ఆర్థిక పురోగతి లేని అత్యంత పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఎదిగిన కుటుంబం నుంచి ఒక్కరైనా ఎదగని పేద వర్గాల ప్రజలకు చేయూత అందిస్తే మన జాతులు అన్ని రంగాల్లో ముందుకు వస్తాయని ఉద్యోగులు ఆదిశగా ముందుకు సాగాలని అన్నారు.. ఉద్యోగుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకుని భవిష్యత్తులో పోరాటం కొనసాగిస్తామని అలాగే అణగారిన వర్గాల్లో పేదరికం తొగించే దిశగా అసమానతలు, అణిచివేతలు లేని నూతన సమాజం నిర్మించే దిశగా పీడిత వర్గాల విముక్తి కోసం ఎమ్మార్పీఎస్ భవిష్యత్ ప్రయాణాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మనోహర్, ఎం. ఈ.ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బొడ్డు దయాకర్ మాదిగ అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బీసీ నాయకులు తాండూరి శాస్త్రి డా.పుల్ల శ్రీనివాస్ ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విద్యుత్తు శాఖ ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర నాయకులు దనయ్య డా.సంకినేని వెంకట్ మాదిగ డా.సుజాత, ఎం.ఈ.ఎఫ్ జాతీయ నాయకులు దిలీప్ డా..మామిడి లింగయ్య , డా.సిలివేరు రాజ్ కుమార్ ఎం.ఈ.ఎఫ్ నాయకులు కుమ్మరి రాజయ్య, జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, మంద శ్యామ్ మాదిగ బొక్క మొగిలి మాదిగ బొచ్చు తిరుపతి కుమ్మరి శ్రీనాథ్ మాదిగ మాదిగ వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగేలా నోడల్ అధికారులు ప్రణాళిక బద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశం




**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**

సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఎంపిటిసి, జెడ్పిటిసి,సర్పంచ్ ఎన్నికల నిమిత్తం జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అన్నారు. ఓటర్ల జాబితా ప్రదర్శన, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, బ్యాలెట్ బాక్స్ ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, రూట్ల వారిగా రవాణా, వ్యయ పరిశీలన, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సామాగ్రి సరఫరా వంటి అంశాల్లో ప్రణాళిక బద్ధంగా ముందస్తు గా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ను ఖచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, సంబంధిత నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## తుపాకులు సరెండర్ చేయండి - సీపీ సజ్జనార్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ (సజ్జనార్) కీలక ఆదేశాలు జారీ చేశారు. లైసెన్సు పొందిన తుపాకులు కలిగిన వ్యక్తులు, నేతలు, వ్యాపారులు వెంటనే ఆయా ఆయుధాలను తమ పరిధి పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో చట్ట-శాంతి భద్రతా పరిరక్షణ అత్యంత ప్రాధాన్యమని సీపీ స్పష్టం చేశారు. అలాగే ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే డయల్ 100 లేదా 112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

### వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

హైదరాబాద్,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్): టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

## వికారాబాద్ జిల్లాలో ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధం: వికారాబాద్ కలెక్టర్



**జై భీమ్ న్యూస్ (వికారాబాద్)**

వికారాబాద్ జిల్లాలో 2వ సాధారణ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. అక్టోబర్ 6న ఐ.డి.ఓ.సీ కార్యాలయంలో ఎన్నికల ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 2 రెవెన్యూ డివిజన్లు, 20 మండలాలు, 594 గ్రామ పంచాయతీలు, 5058 వార్డులు ఉన్నాయని తెలిపారు.మొత్తం 1,289 పోలింగ్ స్టేషన్లు, 614 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లాలో 6,98,472 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు – 3,43,668% మహిళలు – 3,54,788 ఇతరులు – 16 అని వివరించారు. ఎన్నికలు 2 దశల్లో జరగనున్నాయి. మొత్తం ఎంపీటీసీ సంఖ్య – 227, మొదటి దశలో 115, రెండవ దశలో 112 మండలాల వారీగా పోలింగ్ జరగనుంది. దశలవారీగా మండలాల వివరాలు: ఫేజ్–1: కోడంగల్, దౌల్తాబాద్, బోమ్రాస్పేట్, దుద్యాల్, బంట్వారం, వికారాబాద్, ధారూర్, మార్పల్లి, మొమిన్పేట్, నవాబ్పేట్, కోటేపల్లి. ఫేజ్–2: బషీరాబాద్, తాండూర్, యాలాల్, పెద్దేముల్, పూడూర్, పరిగి, దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాలు. ఎన్నికల నిర్వహణ కోసం నోడల్ ఆఫీసర్స్ – 12 జడ్పీటీసీ ఆర్ ఓ ఎస్ – 20 ఎంపీటీసీ ఆర్ ఓ ఎస్ – 90 జడ్పీటీసీ ఏ ఆర్ ఓ ఎస్ – 90 ఎంపీటీసీ ఏ ఆర్ ఓ ఎస్ – 90 నియమించబడ్డారని తెలిపారు. మొత్తం 51 జోన్లు, 51 జోనల్ ఆఫీసర్లు, 45 ఎఫ్ ఎస్ టీ టీములు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా 20 ఏఇఓఎస్, 1547 పీ ఓ ఎస్, 7145 ఓపీఓఎస్ నియమించబడ్డాయి. పోలింగ్ సెంటర్ల భద్రతా విభజన: హైపర్ సెన్సిటివ్ స్టేషన్లు – 358 సెన్సిటివ్ స్టేషన్లు – 289 నార్మల్ స్టేషన్లు – 618 ఇతర ఏర్పాట్లు: డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు: 04 రిసెప్షన్ సెంటర్లు: 04 స్ట్రాంగ్ రూములు: 03 కౌంటింగ్ సెంటర్లు: 03 ఎస్ఏబీ కాలేజ్ వికారాబాద్, జెడ్పీహెచ్ఎస్ (బీ) పరిగి, సెంట్ మార్క్స్ హై స్కూల్ తాండూర్ లలో కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,490 బ్యాలెట్ బాక్సులు అవసరమని, అంతే సంఖ్యలో బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.ం

## ప్రభుత్వంపై విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై కేసులు సరికాదు - సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్**

ప్రభుత్వంపై విమర్శాత్మకంగా వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఎంత మాత్రం సముచితం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1)(ఏ) ప్రకారం జర్నలిస్టులకు ఉన్న అభిప్రాయ స్వేచ్ఛ, వ్యక్తీకరణ హక్కులు రక్షణ పొందుతాయని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్కు చెందిన జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్ తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణను మంజూరు చేసింది. జస్టిస్ హృషికేష్ రాయ్, ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ధర్మాసనం ఈ కేసుపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా కోర్టు పేర్కొంటూ ౦ ప్రజాస్వామ్య దేశాల్లో విమర్శలు, విభిన్న అభిప్రాయాలు, వ్యాఖ్యానాలు అనేవి స్వేచ్ఛాస్వభావానికి ప్రతీకలు. ప్రభుత్వం లేదా అధికారులపై విమర్శలు చేయడం నేరం కాదు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ఈ తీర్పుతో జర్నలిస్టుల అభిప్రాయ స్వేచ్ఛకు మరింత బలమైన రక్షణ లభించినట్లు న్యాయవర్గాలు అభిప్రాయపడ్డాయి.

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

**హైదరాబాద్,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వీఎమ్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యాసంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ జై భీమ్ న్యూస్**

సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం లను భద్రపరిచే గోదాం భవన నిర్మాణ తుది దశ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జయగిరి గ్రామ గౌడ సంఘంలో కలకలం

### అక్రమాలు ప్రశ్నించిన వ్యక్తికి కులబహిష్కరణ, రూ.1 లక్ష జరిమానా!

**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండలంలోని జయగిరి గ్రామ గౌడ సంఘంలో అంతర్గత కలహాలు తీవ్రరూపం దాల్చాయి. సంఘంలో జరుగుతున్న అక్రమాలు, భూకబ్జాలు, ఆర్థిక లావాదేవీలలో అవినీతి అంశాలను ప్రశ్నించిన సభ్యుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్లుపై పెద్దమనుషుల గుంపు కులబహిష్కరణతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించడం సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే ు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు తండ్రి సుధాకర్ గౌడ, జయగిరి గ్రామానికి చెందినవారు. ఆయన గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు. సుమారు 17 ఎకరాల భూమి, లక్షల రూపాయల చిట్టీలు కలిగిన ఈ సంఘం 1974లో రిజిస్ట్రేషన్ అయింది. అయితే గత మూడేళ్లుగా పంజాల సాంబరాజు, మోటపోతుల రాజు, తాళ్లపల్లి విద్యాసాగర్, బుర్ర రాజు తదితరులు పెద్దమనుషుల పేరుతో సంఘంలో ఆధిపత్యం చెలాయిస్తూ భూకబ్జాలు, ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నారని వెంకటేశ్వర్లు ఆరోపించారు. రెండు సంవత్సరాల క్రితం మాజీ ఎంపిటిసి పల్లె చంద్రకుమార్ సంఘ భూమిని కబ్జా చేయగా, వెంకటేశ్వర్లు ధరణి వెబ్‌సైట్ ద్వారా ఈ విషయం బయటపెట్టి పెద్దమనుషులను ప్రశ్నించారు. దీంతో పంచాయతీ పెట్టి, చంద్రకుమార్ తప్పు ఒప్పుకొని రూ.4 లక్షల జరిమానా కట్టేందుకు ఒప్పుకున్నాడు. ఈ విషయం పత్రికల్లో ప్రచురితమైన మరుసటి రోజు పెద్దమనుషులు వెంకటేశ్వరును లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కులబహిష్కరణ ప్రకటించారు. తదుపరి రోజుల్లో వెంకటేశ్వరుని తాళ్లు (తాటి చెట్లు) అగ్రసు వేలం వేసి, ఇతరులకు అప్పగించడం, ఆయనతో ఎవరూ మాట్లాడకూడదని గ్రామంలో ప్రకటనలు చేయడం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా, పెద్దమనుషులు ఆదేశాలు పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. ఇక తాజాగా, 25 సెప్టెంబర్ 2025న పంజాల సాంబరాజు నేతృత్వంలో మరోసారి పంచాయతీ పెట్టి, వెంకటేశ్వరునిపై రూ.2.40 లక్షల జరిమానా విధించడం జరిగింది. పోలీస్‌స్టేషన్, ఎమ్మెల్యే వద్ద సమస్యను ప్రస్తావించినందుకే ఈ చర్య తీసుకున్నామని పెద్దమనుషులు చెప్పినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు సీపీ వరంగల్ కి ఇచ్చిన ఫిర్యాదులో – నా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పెద్దమనుషులు కులం పేరుతో భయపెడుతున్నారు. బ్యాంక్ అకౌంట్ లేకుండా సుమారు 30 లక్షల రూపాయలను దాచిపెట్టారు. నన్ను కులం నుండి బహిష్కరించి, నా జీవనోపాధిని దెబ్బతీశారు. నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని వేడుకున్నారు. ఈ సంఘటనపై స్థానికంగా గౌడ సంఘం సభ్యుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సామాజికంగా ఇలాంటి పంచాయతీ విధానాలు చట్టవిరుద్ధమని, చట్టపరమైన విచారణ జరిపించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులు వేగవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డి ఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి పాల్గొని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో గ్రీన్ కవరింగ్, ఆర్ ఓ బి పనులు, కూడా లేఅవుట్, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అత్యాధునిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయుటకు ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగిందని అన్నారు. రోడ్ల, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హౌసింగ్ లేఅవుట్, స్కూల్ బిల్డింగ్స్, గ్రామపంచాయతీ, వెటర్నరీ ఆసుపత్రి, పబ్లిక్ హెల్త్ సెంటర్,వాటర్ సప్లై,పవర్ సప్లయ్, పనులు వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో 12 వేల ప్లాంటేషన్ 15 రోజుల్లో పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్ స్వామి, కూడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి , ట్రాన్స్ కో ఎస్ .ఇ, ఇరిగేషన్ ఎస్. ఇ., ఇ ఇ., ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ.గౌతంరెడ్డి, మిషన్ భగీరథ ఈ మాణిక్యరావు, ఆర్ అండ్ బి డి ఇ దేవిక, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, సంగెం తహసిల్దార్ రాజకుమార్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో చెలరేగిన మంటలు

### తృటిలో తప్పిన ప్రమాదం



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నగరంలోని ఎర్రమంజిల్ ప్రాంతంలో ఈరోజు ఉదయం ఘోర ప్రమాదం తప్పింది. బీపీసీఎల్ పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపుతున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆందోళనకు గురిచేశాయి. సాక్షుల సమాచారం ప్రకారం, పెట్రోల్ నింపుతున్న సమయంలో కారులోని ఇంజిన్ ఆన్‌లో ఉండటంతో స్పార్క్ ఏర్పడి మంటలు వ్యాపించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. మంటలు చెలరేగిన వెంటనే కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు తృటిలో బయటపడగా, బంకు సిబ్బంది వెంటనే ఫైర్ ఎక్స్టింగ్విషర్ సహాయంతో మంటలను ఆర్పి పెను ప్రమాదాన్ని తప్పించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

### ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి

**సుప్రీం కోర్ట్ న్యూఢిల్లీ :**

ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.



# సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి

### ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు

### మతోన్మాద శక్తుల దుష్టకృత్యంపై: టీపీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి ఖండన



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి తీవ్రంగా ఖండించారు. సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు.

**"హిందూ మతోన్మాదులే వెనుక ఉన్నారు"**

ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని, సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే వీరు, రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని. ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు.

**"గవాయ్‌పై దాడి అంటే రాజ్యాంగంపైనే దాడి"**

సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని గిరి పిలుపునిచ్చారు.

**రాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి స్పందించాలి**

ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రి తక్షణమే స్పందించాలని డి. వై. గిరి డిమాండ్ చేశారు.

"ఇది దేశ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి," అని అన్నారు. తాను ఈ ఘటనపై భారత రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రికి ఈ–మెయిల్ ద్వారా విజ్ఞప్తి పంపినట్లు ఆయన తెలిపారు.

**మతోన్మాద శక్తుల కుట్రకు ప్రజలు అప్రమత్తం కావాలి**

దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ఇది కొత్త భారత్ కాదు, పాత మను రాజ్యం! రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి," అని డి. వై. గిరి పిలుపునిచ్చారు.

# నటుడు విజయ్ కారుకు ప్రమాదం

**జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన**

**జోగులాంబ గద్వాల,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్) :**

హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్–రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

# ఎన్నిక లోపే అభివృద్ధి పనులు పూర్తి

**షేక్‌పేటలో సిసి రోడ్డు పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన**

**హైదరాబాద్,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్) :**

ఎన్నికలతో సంబంధం లేకుండా నెల రోజుల్లోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జూబ్లీహిల్స్ లోని షేక్ పేట తేజా కాలనీలో సీసీ రోడ్డు, డ్రైయిన్స్ పనులకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి . ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించడంతో మంత్రితో కేక్ కట్ చేయించారు స్థానికులు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. నెల రోజుల ముందు సీసీ రోడ్డులు లేవని స్థానికులు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు సాంక్షన్ చేయించా. ఇక్కడ ప్రజల కోసం రూ. 40 లక్షలతో మొదలు పెట్టాం. ఎన్నికలతో సంబంధం లేకుండా నెలలో పనులు పూర్తి చేస్తాం. గతంలో బీఆర్ఎస్ ఓట్లు వేసుకొని గాలికి వదిలేసింది. 10 ఏళ్ళలో బీఆర్ఎస్ ఎలాంటి పనులు చేయలేదు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రజలు అందరు పనులు చేయిస్తున్నామని సంతోషంగా ఉన్నారు. ఇంకా మూడేళ్లు మేమే అధికారంలో ఉంటాం. ముందు ఉండి అన్ని అభివృద్ధి పనులు చేయిస్తాం అని అన్నారు. మరో వైపు జూబ్లీహిల్స్ బైపోల్ కు షెడ్యూల్ ప్రకటించింది ఈసీ. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. 14న కౌంటింగ్ జరగనుంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీపడుతుండగా.. కాంగ్రెస్,బీజేపీ ఇంకా అభ్యర్థులన్ను ÷నైల్ చేయలేదు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

**అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**
**జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# సంతపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి నారాయణ

**నెల్లూరు,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

నెల్లూరులోని సంతపేట మార్కెట్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదం గురించి తనకు తెలియగానే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశానన్నారు. ప్రమాదానికి గురైన దుకాణాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. బాధితులకు పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. మార్కెట్‌లో వ్యాపారులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ





**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**
**ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**
**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**

**బెంగళూరు,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి –సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడి కార్డులు పంపిణీ

**ఇసికి ఫిర్యాదు చేసిన ఎంపి రఘునందన్**

**హైదరాబాద్,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**



ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, ఉఊఓఅ కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, ఉఊఓఅ కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ూఎఖీ(÷ఔఇతిజీ ఎనిబినిబతిల ఖీలతిబతినీని) చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. ÷ూఎఖీ చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# ఎనికేపాడులో అగ్నిప్రమాదం

**ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి**
**సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం**

**విజయవాడ,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# కురుపాం గిరిజన పాఠశాలను పరిశీలించిన మంత్రి

**బాలికల అస్వస్థతపై నివేదిక ఇవ్వాలని అచ్చన్న ఆదేశం**

**కురుపాం,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్న**

**అమరావతి,అక్టోబర్ 6(జై భీమ్ న్యూస్):**

టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ.18 కాగా.. కనిష్ఠం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.



# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

**నటుడు నాగచైతన్య వెల్లడి**

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఒకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.






# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్

**టీజర్ విడుదల చేసిన మేకర్స్**

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఏదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

## గృహిణి అని గర్వగా చెప్పండి

**నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్**

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.



# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

**మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు**

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం

**జీవితంలో మరవలేని అనుభూతి: తమన్**

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరఫున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM